# పార్టీలకతీతంగా పథకాలు అమలు

- పనిచేసే నాయకుడికే ప్రజల ఆదరణ
- గాంధీ జయంతి వేడుకలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

హత్నూర, అక్టోబర్ 2 : బీఆర్ఎస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రజాసంక్షేమానికి కృషి చేస్తున్నదని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని హత్నూర మండలం పన్యాలలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తరువాత సీఎం కేసీఆర్ నిరంతర కృషితో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజాసంక్షేమానికి కృషి చేస్తున్నాని తెలిపారు. పనిచేసే నాయకుడికి ప్రజల అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని ఆకాంక్షించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో కోట్ల రూపాయల నిధులతో గ్రామాలను అభివృద్ధిబాటలో ముందుంచుతున్నట్లు తెలిపారు.

గతంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు అభివృద్ధిని సాధించి ఆదర్శగ్రామాలుగా రూపుదిద్దుకుంటున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చెక్‌డ్యాంలు, తారు రోడ్లు, సీసీరోడ్ల నిర్మాణం చేపట్టడంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా గిరిజన తండాలకు కోట్ల రూపాయలతో సీసీరోడ్లు నిర్మించడంతో గిరిజనుల కష్టాలు తీరినట్లు పేర్కొన్నారు. వారం రోజుల్లోనే నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ కృషితో రూ. 150కోట్ల నిధులు మంజూరు చేయించడంతో పాటు గిరిజన తండాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 56 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామానికిచెందిన రుక్మమ్మకు రూ. 36వేలు, రాధమ్మకు రూ. 46వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబీకులకు అందజేశారు.

**దివంగత నేత అక్బర్ విగ్రహావిష్కరణ**

మండలంలోని పన్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అక్బర్ కొన్నేళ్ల క్రితం మృతి చెందడంతో ఆయన గ్రామానికి చేసిన సేవలకు గ్రామస్తులు అక్బర్ విగ్రహన్ని ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్బర్ ప్రజల మధ్య ఉంటూ ఎల్లప్పుడు ప్రజాసంక్షేమానికి కృషిచేసిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. అంతేకాకుండా బీఆర్ఎస్ బలోపేతానికి ఎంతో కృషి చేసిన అక్బర్ మృతి పార్టీకి తీరనిలోటని తెలిపారు.

కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, కో-ఆప్షన్ సభ్యుడు మన్సూర్‌అలీ, ఎంపీపీలు నర్సింహులు,హరికృష్ణ, జడ్పీటీసీ ఆంజనేయులు, సర్పంచ్ శ్వేతాబుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌నాయక్, యాదగిరి, అశోక్‌గౌడ్, నర్సింహారెడ్డి, శివశంకర్‌రావు, కిష్టయ్య, వీరస్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కిశోర్, నవీన్‌గౌడ్, అజ్మత్‌అలీ, నరేందర్, సుధాకర్, సత్యనారాయణ, రాంరెడ్డి పాల్గొన్నారు.



పరుగుపందెంలో బంగారు పతకం సాధించిన పీఈటీ రాములు

## జాతీయ స్థాయికి పీఈటీ రాములు ఎంపిక

కల్హేర్, అక్టోబర్ 2 : ఈ నెల 1వ తేదీన హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్రస్థాయి పరుగు పందెంలో సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం కృష్ణాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పీఈటీ రాములు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో మాస్టర్‌గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 6వ తెలంగాణ రాష్ట్రస్థాయి క్రీడల్లో 100మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 200, 400మీటర్లు పరుగు పందెంలో, లాంగ్ జంప్‌లో వెండి పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. పీఈటీ రాములు జాతీయ ఎంపిక కావడంపై ఉపాధ్యాయ బృందం, యువకులు అభినందించారు.

## 'బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులకు రక్షణ కరువు'

నారాయణఖేడ్, అక్టోబర్ 2: బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, బలహీనవర్గాల ప్రజలకు రక్షణ కరువైందని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింహులు అన్నారు. కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నారాయణకేడ్‌లోని అంబేద్కర్ భవన్ వద్ద జెండావిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టిన తర్వాత దళితుల హక్కులు, సంక్షేమం, రిజర్వేషన్లు, రాజ్యాంగంపై దాడులు చేస్తున్నదన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనువాదాన్ని అమలు చేసే కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. దళితులు తమ హక్కులను సాధించుకునేందుకు విశాల ఐక్య ఉద్యమాలు తప్ప వేరే మార్గం లేదన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ బాధ్యులు అరుణ్, శంకర్, సీఐటీయూ జిల్లా నాయకుడు చిరంజీవి, అంబేడ్కర్ పూలే రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రహీం, పండరి, భీమసేన, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



ఖేడ్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నాయకులు

## రేపు మండల సర్వసభ్య సమావేశం

కల్హేర్, అక్టోబర్ 2 : ఈ నెల 4వ తేదీన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఉదయం 11గంటలకు ఎంపీపీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సంగ్రామ్ తెలిపారు. ఎంపీపీ గుర్రపు సుశీల అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సకాలంలో పూర్తి సమాచారంతో తప్పకుండా హాజరు కావాలని ఆయన సూచించారు.

# జాతిపితకు ఘన నివాళి



ఖేడ్ ఆర్డీవో కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్డీవో వెంకటేశం, సిబ్బంది

నారాయణఖేడ్, అక్టోబర్ 2: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని సోమవారం నారాయణఖేడ్‌తో పాటు మండలాల్లోని ఆయా గ్రామాల్లో గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి ఆర్డీవో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా పార్టీల నాయకులు, పలు సంఘాల బాధ్యులు పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

జహీరాబాద్, అక్టోబర్ 2: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్డీవో వెంకటరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మొహినొద్దీన్‌తో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేశారు. మొగుడంపల్లి మండలంలోని సజ్జారావుపేటతండాలో సర్పంచు, టెలికం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ కుమార్, జ్ఞానేందర్, రాఘునాథ్‌రాథోడ్, చందర్ ఉన్నారు.



చౌటకూర్ : తహసీల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది



కోహీర్ : మనియార్‌పల్లిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు



కల్హేర్ : కృష్ణాపూర్‌లో గాంధీ జయంతిలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు



రాయికోడ్ : యూసుఫ్‌పూర్‌లో గాంధీ జయంతి నిర్వహించిన ప్రజాప్రతినిధులు



జహీరాబాద్ : గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సయ్యద్ మొహినొద్దీన్

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

మునిపల్లి, అక్టోబర్ 2: ఈ నెల 3వ తేదీ (మంగళవారం) మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హాజరవుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమాలు ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు.

కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ముమ్మరంగా విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులు



పలుగు తండాలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు

నారాయణఖేడ్, అక్టోబర్ 2: నారాయణఖేడ్‌లో విద్యుత్ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేదుకు రూ. కోటి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు సంబంధిత అధికారులు సోమవారం అవసరమైన చోట మరమ్మతు పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామాలు, తండాల్లో అవసరమైన మేరకు స్తంభాలు, విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం వంటి పనులు కొనసాగుతున్నాయి. అదే విధంగా లోఓల్టేజీ సమస్యల తలెత్తకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, త్రీఫేజ్ విద్యుత్ లైన్ వేయడం వంటి పనులు కూడా చేపడుతున్నారు. పట్టణాలతో సమానంగా గ్రామాలు, తండాలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేయడంతో అధికారులు ఆయా పనులు చేపట్టారు.

**IN THE COURT OF THE HON'BLE Pr.JUNIOR CIVIL JUDGE, AT: SANGAREDDY**
O.S.No. 57 of 2020
Between:
Mohd. Gousoddhin & others. ...Plaintiffs
AND
Md. Aleem & others. ...Defendants
To,
1.Md. Aleemuddin, S/o. Late Rafi Uddin, 2.Moinuddin, S/o. Maroof Ali, S/o.Late Maroof 3.Shabuddin, S/o. MaitafSab, All R/o. Kulabgur Village, Sangareddy Mandal, Sangareddy District.
4. Smt. Shareefa Begum, W/o.Late Mohd. Isamail, Age 79 Yrs, Occ. Housewife, R/o. H.No. 4-6-23, Shanti nagar, Sangareddy - 502 001.
5. Mohd. Saleem, S/o.Late Mohd. Ismail, Age: 60 years, Occ: Pvt.R/o.H.No.4-6-23/1, Shanti nagar, Sangareddy- 502 001.
6. Mohd. Kaleem, S/o.Late Ismail, Age: 50 years, Occ: Pan shop, 7.Smt. Rahmatunnisa begum, W/o.Late Mohd. Nayeem, Age 45 Yrs, Occ. Housewife, Both R/o.H.No. 4-6-23/2, Shanti nagar, Sangareddy- 502 001
Please take notice that the above case is posted for your Appearance on13/11/2023 before the Hon'ble court at 10-30 AM. If you fail to Appear and defend the case, the case will be decided Exparte against you.
// By Order of the Court//
Sd/- P.Jaipal Reddy, Advocate
Cell: 9440003620